GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 43 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం : అక్టోబర్-14-2024 | పేజీలు : 4

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం

దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :

8919710365 కు కాల్ చేయండి





## తెలంగాణ ఉద్యమానికి

# అలయ్ బలయ్ స్ఫూర్తి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 13,హైదరాబాద్ :**

ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో అలయ్ బలయ్ స్ఫూర్తి నింపిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. , ఒకప్పుడు తెలంగాణలో రాజకీయ పార్టీల పరంగానే కార్యక్రమాలుండేవని, కానీ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా అన్ని పార్టీలను ఒకే గొడుగుపైకి తీసుకొచ్చిన గొప్ప కార్యక్రమం అలయ్ బలయ్ అని అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి అధ్యక్షతన 'అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నేడు నిర్వహించారు. ముందుగా దత్తాత్రేయ ఢంకా మోగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత విశిష్ట అతిథిగా పాల్గొన్న రేవంత్ ప్రసంగిస్తూ, అలయ్ బలయ్ కార్యక్రమాన్ని బండారు దత్తాత్రేయ నుంచి ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి వారసత్వంగా తీసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి సంప్రదాయం తప్ప, రాజకీయాలతో సంబంధం లేదని కొనియాడారు. దీన్ని నిలబెట్టుకోవాలన్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అందరం ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**హాజరైన అతిరథ మహారథులు**

ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, వివిధ రాష్ట్రాల గవర్నర్లు హరిబాబు, విజయ శంకర్, గుర్మీత్ సింగ్ కూడా హాజరయ్యారు. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్ కుమార్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి , సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, మాజీ కేంద్ర మంత్రి విద్యాసాగరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి హనుమంతురావు, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

కాగా ఈ అలయ్ బలయ్ లో ఏర్పాటు చేసిన కళాకారుల సంప్రదాయ నృత్యాలు, కోలాటం, గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పోతురాజుల విన్యాసాలు, హైదరాబాదీ సంప్రదాయ మర్ఫా వాయిద్య సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అతిథులకు తెలంగాణ సాంస్కృతిక బృందాలతో స్వాగతం పలికారు. ఇక తెలంగాణ సంప్రదాయ వంటలతో అతిథులకు, ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు విందు భోజనం వడ్డించారు. మటన్, తలకాయ కూర, పాయ, బోటి, చికెన్, చేపల కూర, పచ్చి పులుసు, సర్వ పిండి వంటి అనేక తెలంగాణ వంటకాలను ఏర్పాటు చేశారు.

## రుణమాఫీకి

# మరో డెడ్‌లైన్....

## కాంగ్రెస్‌లో డిసెంబర్ 9 సెంటిమెంట్

**టి మీడియా,అక్టోబర్ 13,హైదరాబాద్ బ్యూరో:**

డిసెంబర్ 9.. కాంగ్రెస్ పార్టీకి బాగా కలిసొచ్చే సెంటిమెంట్. తెలంగాణ కాంగ్రెస్ లీడర్లకైతే ఈ డేట్‌తో ఎటాచ్‌మెంట్ మరీ ఎక్కువ. మేడమ్ సోనియాగాంధీ పుట్టినరోజు. పైగా.. రేవంత్ రెడ్డి సర్కారు కొలువు దీరిన రోజు. ప్రభుత్వంలో కొచ్చాక మరోసారి డిసెంబర్9 సెంటిమెంట్‌ను సాలిడ్‌గా టేస్ట్ చెయ్యబోతోంది కాంగ్రెస్ పార్టీ. రైతు రుణమాఫీ అరకొరగా జరిగిందన్న ఆరోపణల్ని గట్టిగా తిప్పికొట్టాలని భావించి.. దానికి డిసెంబర్9నే ముహూర్తంగా పెట్టుకుంది రేవంత్ సర్కార్. రైతు ఓటుబ్యాంకు చేజాకుండా జాగ్రత్తపడుతోంది.రైతు రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని, డిసెంబర్ 9 లోగా మిగతా వారందరికీ మాఫీని వర్తింపజేస్తామని పదేపదే చెబుతూ వస్తోంది రేవంత్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో పవర్‌ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళ్లిన మంత్రులు.. సందర్భం కాకపోయినా.. రైతుపాటనే గట్టిగా పాడారు. వ్యవసాయరంగానికి బడ్జెట్‌లో 73 వేల కోట్లు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణాయేనని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు రుణమాఫీ అమలు చేసిన ఘనత తమదేనన్నారు. 18 వేల కోట్లు 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసింది మేమే అని గర్వంగా చెప్పుకున్నారు. ఇక్కడితోనే ఆగలేదు. రుణమాఫీలో సాంకేతిక లోపాల్ని సరిచేసి.. త్వరలో లబ్దిదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని మాటిచ్చారు భట్టి.అదే వేదికపై మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా.. ఇదే మాటకు కోరస్ ఇచ్చారు. మేం రైతు పక్షపాతులం.. అంటూ అన్నదాతల్ని ప్రసన్నం చేసుకోబోయారు. అటు.. సిఎం రేవంత్ రెడ్డిని విప్లవనాయకుడితో పోల్చి మరో అడుగు ముందుకేశారు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం రేవంత్‌రెడ్డి ఇందిరాగాంధీలా కృషి చేస్తున్నారని పొగడ్తలతో ముంచెత్తారు. రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే సత్తా రేవంత్‌రెడ్డికి ఉందని చెప్పారు మల్లు.ఏదైతేనేం.. ఈసారి డిసెంబర్9ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోవాలనే పట్టుదలతో ఉంది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ. రుణమాఫీ ఒక్కటే కాదు.. భవిష్యత్తులో రైతుల పంట బీమా కూడా ప్రభుత్వమే కడుతుందని మాటిస్తున్నారు మంత్రులు. ఈ విధంగా.. యావత్ తెలంగాణ రైతాంగం తమవైపే.. అని శత్రుపార్టీలకు పరోక్షంగా హెచ్చరిక జారీ చేస్తోంది రేవంత్ సర్కార్..





## మహారాష్ట్ర మాజీ మంత్రి

# సిద్ధిఖీ దారుణ హత్య..



### బిష్ణోయ్ గ్యాంగ్‌పై అనుమానాలు

**టి మీడియా,అక్టోబర్ 13,ముంబై:**

మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ (66) శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. శనివారం సాయంత్రం ముంబైలో సిద్ధిఖీపై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సిద్ధిఖీ కడుపు, ఛాతిపై బుల్లెట్ల గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతడిని లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాంద్రాలో తన కుమారుని కార్యాలయంలో ఉన్న సమయంలో సిద్ధిఖీపై దాడి జరిగింది. బాంద్రా ఈస్ట్‌లోని ఆయన కుమారుడు, మహారాష్ట్ర ఎమ్మెల్యే జీషన్ సిద్ధిక్ కార్యాలయం వెలుపల రాత్రి 9.30 గంటల ప్రాంతంలో సిద్ధిఖీపై దుండగులు కాల్పులు జరిపారు. వెంటనే ఆయనను లీలావతి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి 11.27 గంటలకు సిద్ధిఖీ మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. కాల్పులకు పాల్పడింది లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అని తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటి వరకు బిష్ణోయ్ గ్యాంగ్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైల్లో ఉన్నారు.సిద్ధిఖీపై కాల్పులు జరిపిన ముగ్గురిలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులును కర్నైల్ సింగ్ (హర్యానా), ధరమ్ రాజ్ కశ్యప్ (ఉత్తరప్రదేశ్) గా గుర్తించారు. ఇంకొకరు పరారీలో ఉన్నారు. అతన్ని పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసుల విచారణలో షాకింగ్ విషాలు వెలుగులోకి వచ్చియా. సిద్ధిఖీ హత్యకు గత నెల రోజుల నుంచి మాటు వేసినట్లు విచారణలో తేలింది. బాంద్రాలోని ఆయన కుమారుడి ఇంటి వద్ద దుండగులు పలుమార్లు రెక్కీ నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు.

**సంఘటన జరిగిన రోజు ఏం జరిగిందంటే..**

శనివారం నాడు బాంద్రాకు ముగ్గురు దుండగులు సాయుధాలతో ఆటోలో వచ్చారు. వారు సిద్ధిఖీ కుమారుడి ఇంటి ముందు వాహనంలో వేచి ఉన్నారు. కొంత సమయం తర్వాత బయటకు వచ్చిన సిద్ధిఖీ.. దసరా సందర్భంగా బాణాసంచా పేలుస్తుండగా, వాహనంలో నుంచి ముగ్గురు వ్యక్తులు ముసుగులు కప్పుకుని బయటకు వచ్చారు. సిద్ధిఖీ రాగానే మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. సిద్ధిఖీ కదలికలపై దుండగులకు సమాచారం అందిచడానికి మరో వ్యక్తి సహాయం చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ వ్యక్తి ఎవరనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. అలాగే సిద్ధిఖీ హత్యలో బిష్ణోయ్ గ్యాంగ్ హస్తం ఎంతమేర ఉందనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇక సిద్ధిఖీ మరణానికి ముందు15 రోజుల క్రితం తనకు ప్రాణహాని ఉందని, తనకు వై కేటగిరీ భద్రత కేటాయించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరినట్లు సిద్ధిఖీ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా మహారాష్ట్రలో మాజీ మంత్రి సిద్ధిఖీపై బహిరంగంగా కాల్పులు జరపడంతో శాంతిభద్రతలను కాపాడటంలో అధికార ప్రభుత్వం విఫలమైందంటూ ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారు.

## ఘనంగా హీరో నారా రోహిత్ నిశ్చితార్థం

**టి మీడియా,అక్టోబర్ 13,హైదరాబాద్ బ్యూరో:**



నేడు హీరో నారా రోహిత్, హీరోయిన్ సిరీలెల్లల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. త్వరలో పెళ్లి పీటలెక్కనున్న ఈ జంట నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో జరిగింది. ఈ ఫంక్షన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు, ఇరు కుటుంబాల పెద్దలతోపాటు, అత్యంత సన్నిహితులు హాజరయ్యారు. కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు చెప్పారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అభిమానులంతా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సిఎం చంద్రబాబు తమ్ముడి కుమారుడే రోహిత్. హీరో రోహిత్ 'బాణం'తో ఇండిస్ట్రీలోకి అడుగుపెట్టారు. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా తెరకెక్కిన ఈ చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. 2011లో విడుదలైన 'సోలో'తో తొలి విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనంతరం 'సారొచ్చారు', 'ఒక్కడినే', 'ప్రతినిధి', 'రౌడీ ఫెలో', 'అసుర', 'జో అచ్యుతానంద' వంటి చిత్రాల్లో నటించారు. 2018లో విడుదలైన 'వీర భోగ వసంత రాయలు' తర్వాత దాదాపు ఆరేళ్లు సినిమాలకు దూరంగా ఉన్నారు. ఈ ఏడాది ఆయన నటించిన 'ప్రతినిధి 2' విడుదలైంది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే నటి సిరితో ఆయనకు పరిచయం ఏర్పడింది. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నారు.

# సామూహిక అత్యాచారం ఘటనలో మైనర్లు

### సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..



**టి మీడియా, అక్టోబర్ 13,శ్రీసత్యసాయి జిల్లా :**

శ్రీ సత్యసాయి జిల్లాలో దారుణం జరిగింది. అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచారం చేశారు ఐదుగురు దుండగులు.. చిలమత్తూరు మండలం నల్లబొమ్మనిపల్లిలో నిర్మాణంలో ఉన్న పేపర్ ఫ్యాక్టరీ దగ్గర వాచ్‌మెన్ కుటుంబం ఉంటోంది. ఉపాధి కోసం బళ్లారి నుంచి వచ్చింది ఈ కుటుంబం. అర్ధరాత్రి రెండు బైకులపై వచ్చి అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో.. ఇక్కడికి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు వాచ్‌మన్. ఈ సమయంలో వాచ్‌మెన్‌తో పాటు.. అడ్డుకోబోయిన అతని కొడుకును సైతం తీవ్రంగా కొట్టారు. కత్తులతో బెదిరించి ఇంట్లోని ఇద్దరు మహిళలపై గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. బాధితుల్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా.. నిందితుల్లో మైనర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**ప్రత్యేక బృందాలతో గాలింపు..**

శ్రీసత్యసాయి జిల్లా అత్యాచార ఘటనలో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుల కోసం నాలుగు పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.. కాగా.. నిందితుల దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. నిందితుల్లో మైనర్లు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు.. వారి కోసం గాలిస్తున్నారు. అంతేకాకుండా.. పోలీసులు హిందూపురం త్యాగరాజ్‌కాలనీకి చెందిన నలుగురు అనుమానితులను అదుపులో కి తీసుకున్నారు.. వారిని ప్రస్తుతం విచారిస్తున్నారు. రేప్ కు పాల్పడిన నిందితులంతా చోరీలకు పాల్పడే ముఠాగా అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

**సీఎం చంద్రబాబు ఆరా..**

కాగా.. గ్యాంగ్‌రేప్ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని ఆదేశించారు. ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం పలు కీలక సూచనలు చేశారు. అయితే.. అంతకుముందే.. జిల్లా ఎస్పీ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. పగలగొట్టిన సీసీ కెమెరాలు, కత్తిని స్వాధీనం చేసుకుని.. దర్యాప్తు ముమ్మరం చేశారు. ఘటనా స్థలంలో కండోమ్ ప్యాకెట్లు లభించడంతో% దుండగులు పక్కా ప్లాన్‌తోనే గ్యాంగ్ రేప్‌కు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని ఎస్పీ రత్న తెలిపారు.

## దుర్గా పూజా మండపం వద్ద

# కాల్పులు...

- నలుగురికి గాయాలు

**టి మీడియా,అక్టోబర్ 13,పాట్నా:**



దుర్గా పూజా మండపం వద్ద కాల్పులు జరిగాయి. బైక్‌లపై వచ్చిన దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ సంఘనలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ మండపం వద్దకు చేరుకున్నారు. బీహార్‌లోని భోజ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం తెల్లవారుజామున అర్వాలోని దుర్గా పూ.జా పండల్ వద్దకు గుర్తుతెలియని వ్యక్తులు రెండు బైకులపై వచ్చారు. అక్కడున్న వారిపై గన్స్‌తో కాల్పులు జరిపి పారిపోయారు. దీంతో స్థానికులు భయాందోళన చెందారు.కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే పండల్ వద్దకు చేరుకున్నారు. కాల్పుల్లో గాయపడిన వారిని 19 ఏళ్ల అర్మాన్ అన్సారీ, 26 ఏళ్ల సునీల్ కుమార్ యాదవ్, 25 ఏళ్ల రోషన్ కుమార్, సిపాహి కుమార్‌గా గుర్తించారు. అర్మాన్ వీపు, సునీల్ ఎడమ చేయి, రోషన్ కుడి మోకాలి కింద, సిపాహి నడుముపై కాల్పుల గాయాలయ్యాయి. వీరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు కాల్పుల ప్రాంతం నుంచి రెండు బుల్లెట్ కాట్రిడ్జ్‌లను పోలీసుల స్వాధీనం చేసుకున్నారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. నిందితులను గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. దుర్గా పూజా మండపం వద్ద కాల్పులు ఎవరు, ఎందుకు జరిపారు అన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు.

# 60 రోజులే .. లెక్క తేలగానే పంచాయతీ

- తెలంగాణలో రాజకీయ రణరంగం షురూ
- లోకల్‌వార్ కమింగ్‌సూన్..




**టి మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్:**
రెండునెలల తర్వాత ఏ క్షణాన్నయినా టీ-దంగల్. మూడు ప్రధాన పార్టీల మధ్య నయా వెర్షన్‌తో రసవత్తర పోరు. అవును.. మీరు వింటున్నది నిజమే.. జస్ట్ 60 రోజుల తర్వాత తెలంగాణలో రాజకీయ రణరంగం షురూ కాబోతోంది. లోకల్‌వార్ కమింగ్‌సూన్.. మేం రెడీ.. మీరు రెడీనా అంటూ మిగతా పార్టీలకు ఓపెన్ ఛాలెంజ్ విసరబోతోంది రూలింగ్ పార్టీ. తెలంగాణలో సడన్‌గా ఎన్నికల హీట్ ఎలా మొదలైంది.. దీనికి రూట్ కాజ్ ఏంటి..? అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.. జీవో నంబర్ 18ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేస్తున్నామని, 60 రోజుల పాటు జరిగే సర్వేతో%ొా% స్థానిక సంస్థల ఎన్నికలకు ఆటంకం తొలగిపోతుందని క్లారిటీ ఇచ్చారు పొన్నం ప్రభాకర్.. అంటే.. రెండు నెలల తర్వాత పంచాయతీ పోరు తప్పకుండా జరుగుతుందంటూ చెప్పకనే చెప్పారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే%ొా% తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం. 'రాష్ట్రంలో బీసీల లెక్క తేలాల్సిందే.. వాళ్లకు దక్కాల్సిన వాటా దక్కాల్సిందే' అని ఎన్నికలకు ముందునుంచీ చెబుతూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడ్డాక.. ఆ దిశగా క్రియాత్మకంగా వేసిన అడుగు ఇది. ఫిబ్రవరి 4న క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఆ వెంటనే అసెంబ్లీ ఆమోదించింది. బిహార్‌లో చేపట్టిన కుల సర్వేను కూడా పరిశీలించింది. కానీ.. సర్వే చెయ్యడానికి సరిపడా యంత్రాంగం తమ వద్ద లేదని బీసీ కమిషన్ వెనక్కు తగ్గడంతో.. ప్రణాళిక విభాగం సపోర్ట్ తీసుకోవాలని సలహా ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంటింటికీ తిరిగి 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఇప్పుడు జీవో 18 జారీ చేసింది ప్రభుత్వం. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కులాల పరంగా లెక్క తేల్చడానికి ఈ సర్వే ఉపయోగపడుతుంది.

### విమర్శలతో ప్రభుత్వం క్లారిటీ..

లోకల్‌బాడీ ఎలక్షన్స్‌కి సంబంధించి.. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నాన్చుడు ధోరణి అవలంబిస్తోందని ఇటీవల విమర్శలొచ్చాయి. వాటన్నిటినీ కొట్టిపారేస్తూ.. కులగణన తర్వాత ఎన్నికలు జరుగుతాయని హింట్ ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. రెండునెలల తర్వాత.. ఏ క్షణంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికల సమరం మొదలుకావొచ్చని పొన్నం మాటల ద్వారా స్పష్టమైంది. ఎన్నాళ్లో ఎదురుచూసిన కులగణన.. ఎట్టకేలకు మొదలుకావడంతో బీసీ సంక్షేమ సంఘం కూడా హర్షం వ్యక్తం చేసింది. రెండునెలల్లో సర్వే పూర్తయ్యి.. నివేదిక సిద్ధమై.. బీసీల జనాభాపై క్లారిటీ వస్తే.. దానికి తగ్గట్టు స్థానిక సంస్థల్లో బీసీ కోటా ఖరారయ్యే ఛాన్సుంది. బీసీలకు రాజకీయ అవకాశాల్ని పెంచింది మేమే అనే నినాదంతో లోకల్‌వార్‌కి సిద్ధం కావాలన్నది కాంగ్రెస్ పార్టీ ఆలోచన. సో%ొా% ఎక్స్‌ట్రాగా యాడయ్యే బీసీ ఫ్లేవర్‌తో మూడు పార్టీల మధ్య స్థానిక సమరం మరింత రంజుగా మారే ఛాన్సుంది.

## నాటకంలో కోతులుగా నటించిన ఖైదీలు..

- నిచ్చెనలు ఎక్కి పరార్



**టీ మీడియా, అక్టోబర్ 13,డెహ్రాడూన్:**
విజయదశమి వేడుకల సందర్భంగా జైలులో రామ్‌లీలా నాటకాన్ని ప్రదర్శించారు. వానర సైన్యంలో భాగంగా కోతులు వేషం వేసిన ఇద్దరు ఖైదీలు జైలు నుంచి తప్పించుకున్నారు. నిచ్చెనలు ఎక్కి జైలు గోడ దూకి పారిపోయారు. ఈ విషయం తెలుసుకుని జైలు అధికారులు షాక్ అయ్యారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో ఈ సంఘటన జరిగింది. దసరా నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం హరిద్వార్ జైలులోని కొందరు ఖైదీలు రామ్‌లీలా నాటకాన్ని ప్రదర్శించారు. రావణుడిపై రాముడి విజయానికి సహాయంగా ఉన్న వానర సైన్యం పాత్రల్లో కొందరు ఖైదీలు నటించారు. కాగా, జైలు అధికారులు, సిబ్బంది, సెక్యూరిటీ గార్డులంతా రామ్‌లీలా నాటకాన్ని చూడటంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో కోతుల వేషం వేసిన ఇద్దరు ఖైదీలు మెల్లగా అక్కడి నుంచి తప్పించుకున్నారు. జైలు ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న చోట ఉన్న నిచ్చెనల ద్వారా గోడ దూకి పారిపోయారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ఖైదీలు జైలు నుంచి తప్పించుకున్న విషయాన్ని చాలా ఆలస్యంగా జైలు అధికారులు గుర్తించారు. హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న ప్రమోద్, కిడ్నాప్, దోపిడీ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రామ్‌కుమార్ పారిపోయినట్లు తెలుసుకున్నారు. వారిని వెతికి పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు జైలు అధికారులను సస్పెండ్ చేశారు. సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు.

## కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి



**టి మీడియా,అక్టోబర్ 13,సంగారెడ్డి :**
కాంగ్రెస్ పాలనలో ప్రజల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయి. సాగు, తాగు నీరు ప్రజలు అల్లాడిపోతున్నారు. బిందెడు మంచినీళ్లు మైళ్లదూరం ప్రయాణించాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట్‌లో గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన పలువురు మిషన్ భగీరథ నీరు రాక, బావిలోని నీరు తాగారు. కలుషిత నీరుతాగడంతో ఇద్దరు మృతి చెందగా 50 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మరో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఒకరిని సంగారెడ్డి హాస్పిటల్‌కు, ఇద్దరిని నారాయణఖేడ్ ప్రభుత్వ దవాఖానకు తరలిచారు. బాధితుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహా పూర్ణాహుతితో ముగిసిన దసరా ఉత్సవాలు

- భక్తులను ఆకట్టుకున్న గిరిజన నృత్యాలు..




**టీ మీడియా, అక్టోబర్ 13, మహానంది:**
మహానంది క్షేత్రంలో దసరా దేవిశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా విజయదశమి రోజు శనివారం వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. క్షేత్రంలో ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనము, రుద్ర చండీ హోమాలు జరిపించారు. ఉదయం శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారు నిజరూప అలంకారంలో పల్లకిపై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అభిజిత్ లగ్నంలో నవరాత్రి మహోత్సవ శత చండీయాగ పూర్ణాహుతి, నవదుర్గ, కలశ ఉద్వాసన, శ్రీ స్వామి అమ్మవార్లకు ఉత్సవ ఫల సమర్పణంతో నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. సాయంత్రం ఐదు గంటలకు మహానంది గ్రామం ఈశ్వర్ నగర్ కాలనీలోని శమి దర్శనానికి నంది వాహనంపై ఉత్సవమూర్తులు బయలుదేరి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం శమీ వృక్షం వద్ద ఆలయ ఈవో నల్ల కాల్వ. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు అర్చకులు నిర్వహించారు. తదనంతరం ఆలయం ముందు భాగంలో దసరా వేషాలు, మహానంది చెంచులక్ష్మి గూడానికి చెందిన గిరిజన నృత్యాలు గ్రామస్తులను, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దసరా పర్వదినం సందర్భంగా, ఉదయం నుండి ఆలయానికి భక్తులు పోటెత్తారు. క్షేత్రానికి వచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకం, కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

## యువకుడు గల్లంతు...



**టీ మీడియా, అక్టోబర్ 13, మహానంది:**
మహానందిలోని అయ్యన్నగర్ తెలుగు గంగ కాలువలో గల్లంతైన సురసుర గౌతం అనే యువకుని ఆచూకీ కోసం మహానంది పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..గల్లంతైన సురసుర గౌతం అనే యువకుని తల్లి మహాలక్ష్మి పిర్యాదు మేరకు.. వైయస్సార్ కడప జిల్లా, బద్వేల్ టౌన్, ఐలమ్మ కాలనీకి చెందిన సురసుర గౌతం(17) అనే యువకుడు,అతని బావ ఉసపల్లె .మహేష్ ఇద్దరు బద్వేల్ నుంచి ద్విచక్ర వాహనం పై మహానందిలోని ఈశ్వర్ నగర్లో పెళ్లికి వచ్చారని ఫిర్యాదుల పేర్కొన్నట్లు తెలిపారు. పెళ్లికి వస్తు మార్గమధ్యంలోని అయ్యన్నగర్ తెలుగు గంగా కాలువ కట్ట వద్ద శనివారం సాయంత్రం 05:30 గంటలకు సెల్ఫీ తీసుకుంటు ప్రమాదవశాత్తు అతని బావ మహేష్ కాలువలో జారీ పడ్డారన్నారని తెలిపారు. అతనిని కాపాడేందుకు సుర సుర గౌతం కాలువలో దుకాడన్నారు. ఈ క్రమంలో మహేష్ కాలువలోని చెట్ల సాయంతో ఒడ్డుకు చేరుకోగా,సురసుర గౌతం నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయాడని అన్నారు. గౌతం తల్లి సురసుర మహాలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.

## అమ్మవారికి బంగారు తాళిబొట్టు బహుకరణ



**టీ మీడియా, అక్టోబర్ 13, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి బంగారు తాళిబొట్టును భక్తితో అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్, శ్రావణి దంపతులు శ్రీ కామేశ్వరీ అమ్మవారికి 5 గ్రాములు తాళిబొట్టును ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డికి భక్తితో సమర్పించారు. దాతలను అధికారులు సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సంస్థానాదీషులకు పండుగ శుభాకాంక్షలు

- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 12, వనపర్తి బ్యూరో :**
రాజ కృష్ణదేవరావు ఆయన కుమారుడు ఆరుద్రారావ్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డికి రాజావారు శు భాకాంక్షలు తెలుపుతూ సాదరంగా ఆహ్వానించి పలు అంశాలపై చర్చించారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, ఈనాడు ఖయ్యూం,సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి ఉన్నారు.

## దుర్గామాత నిమ్మజ్జనాన్నికి పూజలు

- మాజీ మంత్రినిరంజన్ రెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 12, వనపర్తి బ్యూరో :**
యుకోబ్యాంక్ యువత ఆధ్వర్యములో హనుమాన్ టేకిడి నందు ప్రతిష్టించిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నిరంజన్ రెడ్డి అత్యంత భక్తిశ్రద్ధతో నవరాత్రులు నిర్వహించిన నిర్వాహకులు అంతే భక్తిశ్రద్ధలతో నిమజ్జనం పూర్తి చేయాలని కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్, కౌన్సిలర్ బండారు. కృష్ణని అభినందించారు. నిర్వాహకులు నిరంజన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. డ్యానియల్ , యూకో బ్యాంక్ యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల గోడు ప్రభుత్వానికి తెలియజేస్తా

- ఎమ్మెల్యే మట్టా రాగమయి



**టీ మీడియా, అక్టోబర్ 13,పెనుబల్లి:**
పెనుబల్లి మండల పరిధిలో గల కందిమళ్ళవారి బంజర గ్రామంలో తల్లాడ మండల వివిధ పత్రికల జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని కలిసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాగమయికు తెలిపారు. పత్రికా రిపోర్టర్లు నా సోదరులు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే మట్టా తెలిపారు. ఈ కార్యక్రమంలో:- వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శమీ పూజలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్



**టీ మీడియా ,అక్టోబర్ 13, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా శమీ పూజ కార్యక్రమం స్థానిక జాతర మైదానంలో జరిగినది ఈ సెమీ పూజా కార్యక్రమానికి ఆత్మకూరులోని పట్టణ ప్రముఖులు యువకులు పెద్దలు వచ్చినారు అందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని తిలకించారు శమీ పూజ కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది శమీ పూజ కార్యక్రమం అంతా అనంతరం శమీ పూజ ఆకులు తీసుకొని బంగారం తీసుకొని బంగారు లాగా ఉండు అని ఒకరినొకరు పలకరించి దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం రావణాసుర విగ్రహ దహనం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పూరకౌన్సిలర్లు వివిధ పార్టీల నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఓ తండ్రి ఘాతుకం

- పిల్లలను బావిలోకి నెట్టి ఆపై ఆత్మహత్య



**టీ మీడియా, అక్టోబర్ 13,తాడ్వాయి :**
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడలో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలను బావిలోకి నెట్టి ఆపై తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్‌రెడ్డి (35), అపర్ణ దంపతులకు ఇద్దరు కుమారులు విఘ్నేష్ (6), అనిరుధ్ (4)ఉన్నారు. శనివారం రాత్రి 7.30 గంటలకు దుర్గమ్మ నిమజ్జనానికి పిల్లలను తీసుకుని శ్రీనివాస్‌రెడ్డి వెళ్లారు. రాత్రి 10 గంటలు దాటినా ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అతడికి ఫోన్ చేసింది. ఎన్నిసార్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఫిర్యాదు చేయడంతో పోలీసులతో పాటు స్థానికులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం గ్రామశివారులోని ఓ వ్యవసాయ బావిలో పిల్లల మృతదేహాలు కనిపించాయి. అప్పటికి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి ఆచూకీ తెలియలేదు. ఆయన చెప్పులు, మొబైల్ బావి వద్దే ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. దీంతో పిల్లల మృతదేహాలను బయటకు తీసి బావిలోని నీటిని మోటారు సాయంతో తోడించారు. అనంతరం బావిలోపల శ్రీనివాస్‌రెడ్డి మృతదేహం లభ్యమైంది. తండ్రీకుమారులు మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమని ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## గంజాయి కేసులో ఇరికించారు

- కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం



**టి మీడియా,అక్టోబర్ 13,భద్రాద్రి కొత్తగూడెం :**
గంజాయి కేసులో నన్ను అక్రమంగా ఇరికించారు అంటూ.. ఓ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నానికిపాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సాగర్ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గతంలో బూర్గంపాడు పోలీసు స్టేషన్లో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి మాయమైంది. అయితే ప్రాపర్టీ పోతే ఎస్ఐని అడగకుండా నన్ను బాధ్యుడిని చేశారని సాగర్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఎస్ఐ సంతోశ్, నాని కలిసి యువకులతో గంజాయి అమ్మారు.. వాళ్లను పట్టుకు రమ్మని నా నంబర్ నుంచి ఫోన్ చేసినందుకు నాపైనే గంజాయి కేసు పెట్టారు అంటూ వాపోయాడు. అయితే ఈ కేసులో వారంతా తప్పించుకొని సాగర్‌ను బాధ్యుడిని చేయడంతో ఉన్నతాధికారులు అతనిని సస్పెండ్ చేశారు. దీంతో మనస్తాపానికి గురైన కానిస్టేబుల్ సాగర్ దసరా పండగ పూట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆయుధ పూజ నిర్వహించిన ఎస్సై



**టీ మీడియా అక్టోబర్ 13 పెద్ద దోర్నాల :**దోర్నాల విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దోర్నాల పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ వెలగ మహేష్ శనివారం ఆయుధ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విజయదశమి పండుగను చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా దేశవ్యాప్తంగా ఈ పండుగను జరుపుకుంటామని అన్నారు. విజయదశమి రోజున ఏ మంచి కార్యక్రమం చేపట్టిన అది విజయవంతంగా శుభం కలుగుతుందని తెలిపారు. దసరా పండుగ అంటే విజయాలు చేకూర్చే పండుగగా అభివర్ణించారు. దోర్నాల మండల పరిధిలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఆ దుర్గామాత చేకూర్చాలని ఆకాంక్షిస్తూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండుగ వారోత్సవాలు



**టీ మీడియా అక్టోబర్ 13 పెద్ద దోర్నాల:**పెద్ద దోర్నాల లో.నేడు పల్లె పండుగ వారోత్సవాలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన అక్టోబర్ 14 తేదీ నుంచి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా. పెద్ద దోర్నాల మండలంలోని పలు గ్రామాలలోనిర్వహించడం జరుగుతుంది. అని టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. **కార్యక్రమం వివరాలు :** ఉదయం-7:00గంటలకు దోర్నాల,7:30నిమిషాల కు చిన్న దోర్నాల,ఉదయం-8:00గంటలకు కటకానిపల్లెగ్రామాలలో పాల్గొనటానికి మన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్-రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి. ఎరిక్షన్ బాబు. పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలుగుదేశం పార్టీ కన్వీనర్. ఏరువా మల్లికార్జునెడ్డి. తెలిపారు. ఈ కార్యక్రమంలో. జనసేన బిజెపి. కూటమి నాయకులు,కార్యకర్తలు , ప్రజలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## శక్తికి మించి అభివృద్ధి చేశా

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 12, వనపర్తి బ్యూరో :**
ఏంవి రాఘవరెడ్డి ఎడిటర్ గా రూపొందించిన భాగ్యనగర్ పోస్టు పుస్తకావిష్కరణను తన జన్మదినం దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో వారి స్వగృహం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై అభిమానంపై పండుగ ఉన్న ఎడిటర్ అందరూ కార్యక్రమం దిగ్విజయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక దసరా పండుగ అని దసరా పండుగ నాకు అత్యంత ప్రీతికరం ఎందుకంటే నా జన్మదినం దసరా పండుగ సమయములో రావడం యాధృచ్చికం అని అన్నారు. నాకు కీర్తి ప్రతిష్టల మీద ఆసక్తి లేదు అని శక్తిమేరకు చేసే ప్రతి పని చిత్తశుద్ధితో చేస్తానని అన్నారు. ప్రజల జీవితాలలో మార్పు కోసం కృషి చేయడం నా అభిమతం అని అన్నారు. ఈ సందర్భంగా రాజరామేశ్వర్ రావు గూర్చి మాట్లాడుతూ వనపర్తి రాజు అయిన ఆఫ్రికా అంబాసిడర్ అయిన,ఎం.పి అయిన నా విగ్రహాలు ఎక్కడ పెట్టొద్దని తన వీలునామలో వ్రాసారని జీవితములో అవకాశం వచ్చింది పని చేసాను అని ఆయన అన్నారు అని గుర్తు చేశారు. జీవితములో వచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్త్యమంలో ఎం.వి.రాఘవరెడ్డి,కోట్ల.వేంకటేశ్వర రెడ్డి,ఏ. కాశన్న,సి.కిరణ్ కుమార్,భాస్కర్ రావు,బలరాం సార్,వనపట్ల. సుబ్బయ్య,నారాయణ్ రెడ్డి,గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్,గంధం.పరంజ్యోతి,కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,ఇమ్రాన్, జహంగీర్, మాణిక్యం, కృష్ణవేణి,స్టార్. రహీమ్,సూర్యవంశపు.గిరి,హేమంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వారికి సంతాపం

- జిల్లెల ఆదిత్యరెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 12, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం మెంటపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, మైనుద్దీన్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి,ఏఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి వారి మృతికి సంతాపం తెలియచేయడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరపున అండగా ఉంటామని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా హామీ ఇవ్వడం జరిగింది. ఆదిత్య రెడ్డి మృతి చెందిన కుటుంబాలకు మెంటపల్లి రాములు ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, అబ్దుల్లా,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దాసాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శమీ పూజ

- తామర పుష్పాలతో ప్రత్యేక పూజలు



**టీ మీడియా, అక్టోబర్ 13,ఖమ్మం :**
శ్రీ దాసాంజనేయస్వామి దేవాలయం కమిటీ రిక్కబజార్ వారి ఆధ్వర్యంలో విజయ దశమి సందర్భంగా జమ్మి చెట్టుకు శమీ పూజ . అలాగే శ్రీ లక్ష్మీ అమ్మవారికి తామర పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు . స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం శిలా పూజ కార్యక్రమం కుంకుమార్చన కూడా నిర్వహించడం జరిగింది . అమ్మవారికి దసరా ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు ప్రతాపని నర్సింహారావు , కమిటీ సభ్యులు ప్రతాపని వెంకటేశ్వర్లు , సాయి భజన మండలి నాగేశ్వరవు , తాటికొండ నాగేశ్వరరావు , దేవరశెట్టి గణేష్ , శైలజ దంపతులు , యక్కల వెంకటేష్ , విజయ , సత్యవాణి , సత్యమేఘవర్శిని , స్రవంతి , నగేష్ , అనిశెట్టి లక్ష్మి , నారాయణ , రంగా , భానుమూర్తి , సూర విష్ణు , అనిశెట్టి లక్ష్మీనారాయణ , వెదుళ్లపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే రాగమయి మా ఆడబిడ్డసారె పెట్టిన మహిళలు



**టీ మీడియా, అక్టోబర్ 13,పెనుబల్లి :**
మండల పరిధిలోని కందిమళ్ళవారి బంజర గ్రామంలో దసరా నవరాత్రుల పూజా కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ ను గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే రాగమయి మా ఆడబిడ్డ అంటూ ఆప్యాయత పంచి సాంప్రదాయ పద్ధతిలో చీర,సారె పెట్టి ఘనంగా సత్కరించారు. మహిళా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు. చిన్నారులతో కలసి రాగమయి ఫోటోలు దిగి చిన్నారులను ఆనందింప జేశారు.

# గ్రీన్ ఫీల్డ్ నిర్మాణ పనుల్లో గోల్ మాల్!

- బ్రిడ్జి పైన సైడ్ వాలు కూలిపోయిందా?
- బీటలు వారిన బిళ్ళలు!
- రహదారి పునాధికి పగుళ్లు!



**టీ మీడియా, అక్టోబర్ 13,ప్రత్యేక ప్రతినిధి:**
కేంద్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించాలని,రోడ్డు ప్రమాదాలను నివారి%శీ%చాలనే సదుదేశ్యంతో కోట్లాది రూపాయలను వెచ్చించి హై వే రహదారులు నిర్మించే దానికి శ్రీకారం చుట్టింది.దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర%శీ%లోని ఖమ్మం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ అనే నామకరణం చేసి రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టి,అట్టి రహదారి నిర్మాణానికి అవసరమైన ప్రాంతాలలో ఉన్న రైతుల భూములను కలక్టర్ ఆధీనంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నాటి బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హయంలో కొనుగోలు చేసారు.ఆనాక గుర్తింపు పొందిన గుత్తేదారులు కాంట్రాక్ట్ తీసుకొని రహదారులు నిర్మిస్తున్నారు.ఇక ఇక్కడే ఉంది అసలు సంగతి ఏమిటంటే గ్రీన్ ఫీల్డ్ నిర్మాణ పనుల్లో గోల్ మాల్ అంతా ఇంతా కాదండి.వేంసూరు మండల కేంద్రం నుండి నడిచే గ్రీన్ ఫీల్డ్ భారీ వాహనాల వల్ల కాలుష్యం ఏర్పడుతుందని,బాధ్యత రాహిత్యంగా వాహనాలు నడుపుతున్నారని గతంలో పలువురు మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేయగా కథనాలు ప్రచురించగా తూతూ మంత్రంగా వాటర్ క్యూరింగ్ చేశారు. పని జరిగే ప్రదేశాలలో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటులో కూడా తూ తూ మంత్రంగా వున్న పరిస్థితి.నిర్మించిన కల్వర్టుల సంగతి దీన స్థితి. ఇటీవల కాలంలో మండల పరిధిలోని రాజుగూడెం గ్రామ శివారులో నిర్మిస్తున్న రహదారికి సపోర్ట్ గా నిర్మించిన సైడ్ వాలు కూలిపోయిందని పలువురు రైతులు తెలపగా మీడియా ప్రతినిధులు పర్యటించి చూడగా అట్టి విషయం వెలుగులోకి వచ్చింది.నాసిరకంగా తిరిగి నిర్మాణం ప్రారంభించారు.అట్టి ఎత్తైన రహదారి నిర్మాణానికి ఆదిలో అనగా పునాదిలో అమర్చిన బిళ్ళలు బీటలు వారి పగిలిన దుస్థితి అగుపిస్తుంది.అంతే కాకుండా రహదారికి నిర్మించే మూలస్తంభాలు మద్య కింద నుండి పై వరకు ఒకటే వైశాల్యం కొలతలు లేనిది ఇట్టే అర్థమవుతుంది.ఇకపోతే మండల పరిధిలోని ఎర్రగుంటపాడు గ్రామం వద్ద ఉన్న సదరు గుత్తేదారుని డంపింగ్ యార్డు వద్ద ఉ%శీ%చిన అమర్చే బిళ్ళలు అమర్చక ముందే ఎక్కువ భాగం పగుళ్ళ వచ్చి నెర్రలు భారీ వున్నాయి.ఇకపోతే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు తమ భూములను ఇచ్చింది"నాసిరకంగా రహదారులు నిర్మించడానికా? ప్రాణాలు పోతే ఎమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇక్కడ జరుగుతున్న గోల్ మాల్ గుత్తే దారునికి తెలుసా లేదా తెలవకుండ గుత్తే దారిని కింద పని చేసే ఉద్యోగులు కప్పి పుచ్చుతున్నారా అనే అనుమానం కూడా పలువురు రైతులు వ్యక్తం చేస్తున్నారు.ఇకపోతే అధికారులు ముడుపులు తీసుకొని అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని లోగుట్టు.ప్రశ్నించిన వారి నోరుకు నగదు ముట్ట చెప్పి గుత్తే దారు సంస్థలో పని చేసే ఉద్యోగులుకల్లెం వేస్తున్నారని వినికిడి.అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఓ సారి పర్యటించి సదరు గుత్తేదారునిపై చర్యలు తీసుకోవాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మరి కేంద్ర అధికార జాతీయ పార్టీ స్థానిక నేతలకు ఈ ఘోరం కానరావడం లేదా,వారైనా పరిశీలించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అక్రమానికి అడ్డుకట్ట వేయాలని మరి కొందరు అభిప్రాయ పడుతున్నారు.రేపటి సంచికలో మరికొన్ని తాజా అంశాలు రానున్నాయి.






## సంతలో తేనేటీగల దాడి

- రెండు మేకలు మృతి
- నలుగురికి గాయాలు



**టీ మీడియా, అక్టోబర్ 13,కారేపల్లి :**
కారేపల్లి శ్రీ వేంకటేశ్వర దేవస్థానం వారాంతపు సంతలో ఆదివారం తేనేటీగలు దాడి చేశాయి. సంత జరుగుతుండగా తేనేటీగలు ఒక్కసారిగా జనాలపైకి సంతకు వచ్చిన మేకలు, గొర్రెల మీదకువచ్చి దాడి చేశాయి. ఈ దాడి నండి రక్షించుకోవాటానికి సంతకు వచ్చిన జనాలు, దుకాణాదారులు పరుగులు తీశారు. తేనేటీగలు దాడిలో రెండు మేకలు అక్కడిక్కడే మృతి చెందగా సంతకు వచ్చిన నలుగురు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. గాయాల్కెన వారికి స్థానిక పీహెచ్‌సీ తరలించి చికిత్స నిర్వహించారు. సంతలో ఎవరో ఆకతాయిలు తేనే తుట్టెను కదిపి ఉంటారని భావిస్తున్నారు. గాయపడిన వారిలో తులిశ్యాతండాకు చెందిన వాంకుడోత్ సుక్యా, గుంపెళ్ళగూడెంకు చెందిన దారావత్ లాలు, కారేపల్లికి చెందిన అజ్మీర జూంకీలాల్, రాజలింగాలకు చెందిన కొమ్మినేని శ్రీనివాస్ లు ఉన్నారు. కారేపల్లి సంత ను గతంలో దేవదాయశాఖ నిర్వహించగా ప్రస్తుతం సంతకు వేలం పాట నిర్వహించటంతో కారేపల్లికి చెందిన ఆదెర్ల ఉపేందర్ నిర్వహిస్తున్నారు.

## అమరవీరుల స్పూర్తితో ప్రజా ఉద్యమాలు

- వ్యకాస రాష్ట్ర నాయకులు కంబాలపల్లి ఆనంద్



**టి మీడియా ,అక్టోబర్ 13, నల్గొండ:**
ప్రజా సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు పీఏ పల్లి మండలం ఆస్మాపురం సిపిఐ ఎం గ్రామ శాఖ ఏడవ మహాసభ కామ్రేడ్ వాస్కుల సుందరయ్య ప్రాంగణంలో మహాసభ నిర్వహించారు ముందుగా అమరవీరుల నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ: ప్రభుత్వాలు మారిన ప్రజల బతుకులు మారటం లేదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమస్యలు పెరిగిపోతూ ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామ మండల జిల్లా స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని కోరారు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యకర్తలు ఉద్యమాలు చేపట్టాలన్నారు మూడోసారి కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రజల సంపదను పెద్దలకు ధారాధత్వం చేస్తున్నారని ఆరోపించారు కార్మిక రైతంగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వాటిని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు దేశ సంపదను కొందరు చేతులో పెట్టి పేద ప్రజలను మరింత ఇబ్బంది పెట్టేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు దేశ సంపదను కాపాడడంతో పాటు ప్రజా సంక్షేమం కోసం అమరవీరుల స్పూర్తితో భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాలని కోరారు మహాసభ అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీ 11 మందితోఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ కార్యదర్శిగా కంబాలపల్లి చిరంజీవి ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు వాస్కుల నరేష్ రాజేష్ రామాంజులు సతీష్ చంద్రయ్య ఈ దయ కృష్ణయ్య కనకమ్మ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన పథకానికి విరాళం



**టీ మీడియా, అక్టోబర్ 13, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళం అందజేశారు.శనివారం హైదరాబాద్ కు చెందిన వై నవీన్, నాగిని దంపతులు రూ.51,000 వేలు టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వేద పండితులు రవిశంకర అవధాని ఆద్వర్యంలో భక్తితో అందజేశారు.దాతలు నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేయగా, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు,బాండును అందజేశారు.

## ఘనంగా విజయదశమి మహోత్సవం



**టీ మీడియా, అక్టోబర్ 13, మహానంది:**
విజయదశమి పండుగను పురస్కరించుకొని శనివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహమూర్తులు శమీ వృక్ష దర్శనానికి మేళ తాళాలతో పల్లకిలో ఊరేగింపుగా సాయంత్రం బయలుదేరారు. అనంతరం ఉత్సవ విగ్రహాలు గ్రామంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్సవ విగ్రహమూర్తులు శమీ వృక్ష దర్శనం అనంతరం ప్రజలు, భక్తులు ఒకరికొకరు జమ్మి ఆకుతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల కాన్వాయికి ప్రమాదం

- వెనక నుండి ఢీకొట్టుకున్న కార్లు
- తృటిలో తప్పిన ప్రమాదం



**టీ మీడియా, అక్టోబర్ 13,కారేపల్లి :**
వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్య ల కాన్వాయికి ఆదివారం ప్రమాదం జరిగింది. కోటమైసమ్మతల్లి జాతరకు ఇల్లందు మీదిగా వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు ఇద్దరు కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కారులో వస్తున్నారు. ఈక్రమంలో ఉసిరికాయలపల్లి సోలార్ ప్లాంట్ మూల మలుపు వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు కనిపించటంతో ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న కారు స్లో అయింది. వెంటనే వెనకనే ఉన్న కాన్వాయిలోని కార్లు నాల్గు ఒకటి దాని వెనక ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇల్లందు ఎమ్మెల్యే కారు వెనక బంపర్ ఇరిగింది. మిగితా మూడు కార్లు ధ్వంసం అయ్యాయి. ఈప్రమాదంలో ఎవరికి ఏమి గాయాలు కాకపోవటంతో ఊపిరిపీల్చుకున్నారు. భాగా ధ్వంసమైన మహేంద్ర కారును క్రేన్ వెహికిల్ ద్వారా ఖమ్మం తరలించారు.

## ఈశ్వర్ జువెల్లర్స్‌ని ప్రారంభించిన కమ్మర్తపు మురళి దంపతులు



**టీ మీడియా, అక్టోబర్ 13,ఖమ్మం:**
నగరంలో రోటరీ నగర్ పెరుమాళ్ళ పెట్రోల్ బంక్ ప్రక్కన ఈశ్వర్ జువెల్లర్స్ వెండి,బంగారు మరియు డైమండ్స్ ఆభరణముల షోరూం ని తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం 16వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులు మరియు 12వ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ ఈశ్వర్ జువెల్లర్స్ నందు వెండి బంగారు డైమండ్స్ అభరణములు మంచి నాణ్యత కలిగి క్రొత్త కొత్త మోడల్స్ ఉన్నాయి అంతేకాక వీరు మంచి మంచి స్కీమ్స్ పెట్టారు ఈ సదవకాశాన్ని ఖమ్మం ప్రజలు వినియోగించుకోవాలని కోరారులి ఈ కార్యక్రమంలో షోరూం ప్రొప్రైటర్ తురికేపల్లి సుజాత ,తురికేపల్లి లత శరబలింగం గుండారపు రమ్య గూడూరు వరుణ్ మహేష్ మరియు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## బాధితురాలికి గౌసుద్దీన్ సాయం



**టీ మీడియా, అక్టోబర్ 13,కారేపల్లి :**
కారేపల్లిలో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబం గడవటం కష్టంగా ఉన్న కొప్పెర ధనమ్మ కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్, నగదుతోపాటు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఆదివారం కారేపల్లి 1వ వార్డులో ఉంటున్న ధనమ్మ ఇంటికి వెళ్ళిన గౌసుద్దీన్ ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధనమ్మకు ఆర్ధిసాయం చేసిన గౌసుద్దీన్ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు మాజీ సభ్యులు గంగరబోయిన సత్యనారాయణ, ఖలీలుాల్లాఖాన్, పెద్దలు అబ్ధుల్ హయత్, బాణాల రాము, గంగరబోయిన లక్ష్మికాంతమ్మ పాల్గొన్నారు.

## జాతరకు తరలివచ్చిన జనం

- కోటమైసమ్మ తల్లికి మొక్కు చెల్లించిన ఎమ్మెల్యేలు
- పూజలు చేసిన ప్రముఖులు



**టీ మీడియా, అక్టోబర్ 13,కారేపల్లి :**
దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజులు పాటు రాత్రి పగలు నిరంతరం జరిగే ఈ జాతర కు జనం తరలివస్తున్నారు. రెండోవ రోజు ఆదివారం అమ్మవారిని దర్శనానికి జనం క్యూ కట్టారు. ఆలయ వద్ద వాహన పూజకు విశేష ప్రాముఖ్యత ఉండటంతో భక్తులు వాహనలకు పూజ చేయించుకోవటానికి అధికంగా పోటీలు పడ్డారు. వాహన పూజకు భక్తులు అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో దేవదాయశాఖ దానికి అనుగుణంగా ఏర్పాట్లను చేసింది. వాహన పూజకు ప్రత్యేకంగా అర్చకులను నియమించారు. జాతరలో ఏర్పాటు చేసిన వినోద సాధనాల్కెన జాయింట్ విల్స్, కొలంబో, సోలంబో, క్రాస్ వీల్, డ్రాగన్ ట్రెన్ వంటి వాటిలో విహరిస్తూ యువత కేరింతలు కొట్టారు. జాతరలో బూరల హోరు, యువత ఈలల శబ్దంతో జాతర ప్రాంగణం సందండిగా మారింది. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ వాహనాలను పోలంపల్లి క్రాస్ రోడ్‌లోని కోటమైసమ్మ తల్లి ఆర్చి వద్దనే వాహనాలను నిలిపి వేస్తున్నారు. అక్కడి నుండి భక్తులు నడకనే రావాలని కోరుతున్నారు. జాతరలో ఆవాంచనీయ ఘటనలు జరగకుండా 24 గంటలు ప్రత్యేక పోలీసు బంధోబస్తు నిర్వహిస్తున్నట్లు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి తెలిపారు. కారేపల్లి, కామేపల్లి ఎస్సైలు ఎన్,రాజారాం, సాయికుమార్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. జాతరలో అనుమానిత వ్యక్తుల సమాచారంను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. జాతరలో వైద్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు నిరంతరం వైద్య సేవలందిస్తుంది.

### మొక్కు చెల్లించిన ఎమ్మెల్యేలు

దసరా జాతర సందర్భంగా కోటమైసమ్మ తల్లికి వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్య లు ఇద్దరు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం ఫలికారు. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకోని పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కల్గకుండా ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు దగ్గరుండి జాతరను పర్యవేక్షిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహిస్తున్నారు.

## సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్

- మైనార్టీ హక్కుల సదస్సులో పలువురు వక్తలు



**టీ మీడియా, అక్టోబర్ 13,ఖమ్మం :**
రాష్ట్ర అధ్యక్షులు షేర్ ఆలీ అధ్యక్షతన జరిగిన సంచార ముస్లింల హక్కుల అవగాహన సదస్సు లో పలువురు పాల్గొని ప్రసంగించారు . రాష్ట్ర అధ్యక్షులు షేర్ ఆలీ మాట్లాడుతూ సంచార ముస్లిం ల స్థితిగతులు సంక్షేమం గురించి పలు అంశాలపై అవగాహన కల్పించారు . సంఘం ఫౌండర్ %డ% స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ మాట్లాడుతూ... సంచార ముస్లింల వృత్తులు అయిన రాళ్ళు కొట్టడం , భిక్షాటన చెయ్యడం , గారడి , పాముల ఆటలు ఇలా చాలా వృత్తులు దాదాపు అంతరిస్తూ వస్తున్నందున సంచార యువత కు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల బాధ్యత అన్నారు . సంచార ముస్లిం ల రిజర్వేషన్ల పైన మనకే సరైనా అవగాహన లేనికారణంగా సమాజం లో ఉన్న అపోహలు దూరం చెయ్యలేక పోతున్నాము కాబట్టి మన న్యాయమైన హక్కులు తెలుసుకొని సమాజం లో ఉన్న అపోహలు దూరం చెయ్యాలి , రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ 1960 నుండి ఉంది 1994 లో విజయ భాస్కర్ రెడ్డి నిరుపేదముస్లిం లకు కోట కోసం సర్కులర్ జారీ చేసిన సాంకేతిక కారణాల రీత్యా అమలు కాలేదు ఆ తర్వాత పుట్టు స్వామి కమీషన్ వేసి ఆ కమీషన్ నివేదిక ఇచ్చేనాటికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉండడం బాబు ఆ నివేదిక ను బహిర్గతం చెయ్యకుండా దాచిపెట్టడం జరిగింది . 2004 ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ముస్లిం (14) తెగల కు ఎన్నికల్లో 5% రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 56రోజుల్లో అమలు చేస్తూ సర్కులర్ జారీ చేసింది సుప్రీం కోర్టు సూచనల మేరకు 4% కుదించడం జరిగింది . అప్పటికే ఉన్న రిజర్వేషన్లను హెచ్చుతగ్గులు లేకుండా ఇవ్వడం జరిగింది . వక్ఫ్ బోర్డు లలో కూడా మన ప్రాతినిధ్యం తప్పని సరిగా ఉండాలి . మనకు అభివృద్ధి కావాలంటే ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించినప్పుడే మనకు మన వాటా దక్కుతుందని అన్నారు . కోశాధికారి ఎండి షాదుల్లా , సలహాదారులు ఎండి ముజాహిద్ అద్నాన్ లు మాట్లాడుతూ.. సంచార ముస్లిం ల అభివృద్ధికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చెయ్యాల్సిన అవసరం ఉందని అన్నారు . కార్యక్రమ అనంతరం రాష్ట్ర కమిటీలో సీనియర్ నాయకులను పదోన్నతులు కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు షేర్ ఆలీ , రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జమీల్ , మస్తాన్ గారడి , పొలిటికల్ వైస్ ప్రెసిడెంట్ గా ముస్తఫా పదోన్నతి కల్పించడం జరిగింది . జిల్లా అధ్యక్షులు గా షేఖ్ నజీర్ , సెక్రటరీగా బుడెన్ ఖాన్ , కోశాధికారిగా ఇమామ్ , ఉపాధ్యక్షులుగా నాగుల్ మీరా , ఖాదర్ , జాయింట్ సెక్రటరీ మౌలాలి , యూత్ ప్రెసిడెంట్ గౌసొద్దీన్ , వైస్ ప్రెసిడెంట్ , సెక్రటరీ గా బాబు , జాయింట్ సెక్రటరీ గా అక్బర్ , సేద మియ , సలీం , జిల్లా ముఖ్య సలహాదారులుగా షేక్ హుస్సేన్ సిపిఐ పార్టీ , అల్లా పక్షి , షేక్ హుస్సేన్ సిపిఎం పార్టీ , టౌన్ ప్రెసిడెంట్ గా ఇమామ్ , శుభాని , హుస్సేన్ , అల్లాహ్భక్ష్ , నవాబ్ , సత్తర్ , నగుల్ మీరా , జానీ సాదుల్లా , జావేద్ , ఇజాజ్ , ఆలిం లను ఎన్నుకోవడం జరిగింది .

## టీచర్ ఉద్యోగం సాధించిన అల్లాడి పూర్ణ చందర్ రావుని సన్మానించిన హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్

- కష్ట పడి కాదు ఇష్టపడి చదవాలి ప్రభుత్వ ఉద్యోగి - అల్లాడి పూర్ణ చందర్ రావు గౌడ్



**టి మీడియా,అక్టోబర్ 13, ముదిగొండ :**
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన అల్లాడి కృష్ణ గౌడ్ – ఇందిరమ్మ దంపతుల కుమారుడు అల్లాడి పూర్ణ చందర్ రావు ఇటీవల విడుదలైన డిఎస్సీ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సభలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఉపాధ్యాయుడిగా నియామక పత్రం అందుకున్నారు..ఈ సందర్భంగా న్యూ లక్ష్మీపురం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులలో సభ్యుడిగా ఉంటూ ఫౌండేషన్ కు సహాయ సహకారాలు అందిస్తూ నేడు ప్రభుత్వ ఉద్యోగం సాదించినందున హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు అందరూ కలిసి అల్లాడి పూర్ణ చందర్ రావు స్వగృహంలో స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ లు లేక ఒక నిరుద్యోగిగా దొరికిన పని చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులకు గురౌతు ఎన్నో అవమానాలను ఎదుర్కొని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సీఎం రేవంత్ రెడ్డి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 60 రోజుల్లోనే నియామక పత్రాలు అందజేసి చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖింప చేసిన ఘనత ఇది అని అన్నారు.. అలాగే తన తండ్రి కుల వృత్తి కల్లు గీస్తూ అమ్మ నాన్న పడిన కష్టాన్ని ప్రతి క్షణం గుర్తు చేసుకుని టీచర్ ఉద్యోగం మీద ఇష్టంతో చదివానని ఎవరు అయినా కానీ కష్టపడి కాదు చదువు మీద ఇష్టంతో చదవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్మీపురం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## పోరాట పటిమరాలు ఎర్రబెల్లి సీతమ్మ

- సంస్మరణ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు



**టీ మీడియా, అక్టోబర్ 13,కారేపల్లి :**
కారేపల్లి మండలం గుంపెళ్లగూడెంకు చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎర్రబెల్లి లక్ష్మయ్య మాతృమూర్తి, పార్టీ సానుభూతిపరురాలు ఎర్రబెల్లి సీతమ్మ పోరాట పటిమరాలు అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే.నరేంద్రలు అన్నారు. ఆదివారం సీతమ్మ సంస్మరణ కార్యక్రమంలో వారు పాల్గని మాట్లాడుతూ గుంపెళ్ళగూడెం ప్రాంతంలో కూలి పోరాటాలలో సీతమ్మ ముందుండి మహిళలను నడిపించారన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాటాలలోను సీతమ్మ పాత్ర మరవలేనిదన్నారు. సీపీఐ(ఎం) వెంటే ఉంటూ తన కుటుంబాన్ని సైతం ఆ పార్టీ వెన్నంటే ఉండేలా ప్రొత్సహించిన ఉద్యమశీలి అని సీతమ్మ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, ఎర్రబెల్లి లక్ష్మయ్య, గుర్రం వెంకన్న, ఎర్రబెల్లి సతీష్, బోడమోహన్ కృష్ణ, కళాకారుడు టీ.నాగేందర్ తదితరులు ఉన్నారు.

## జిమ్ సెంటర్‌ను ప్రారంభించిన ఆర్జే సి కృష్ణ



**టీ మీడియా, అక్టోబర్ 13,ఖమ్మం:**
స్థానిక గొల్లగూడెం రోడ్ లో ఏర్పాటు చేసిన ఫిట్ నెస్ హేవన్ జిమ్ సెంటర్ ను డిసిసిబి మాజీ చైర్మన్ కురాకుల నాగ భూషణం, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ లతో కలిసి ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక దారుఢ్యం తో మానసిక దారుఢ్యం అనుసందానం గా ఉంటుందని, అందుకే ప్రతీ ఒక్కరూ శారీరక దారుఢ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.జిమ్ సెంటర్ ద్వారా ఆరోగ్యం పెంచుకోవాలని సూచించారు.ఈ జిమ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పరికరాలు మన శరీరం లోని అణువణువు ను కది లింప చేసి ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు.జిమ్ సెంటర్ ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్వాహకులు గుండాల అఖిల్ మట్లాడుతూ ఈ సెంటర్ లో వ్యక్తి గత శిక్షణ ఇవ్వ బడుతుందని తెలిపారు.

## బీదలకు వస్త్రాలను అందజేసిన ఎంపీ వద్దిరాజు



**టీ మీడియా, అక్టోబర్ 13,ఖమ్మం :**
దసరా పర్వదినాన బాబా వారు సమాధి అయిన రోజు సందర్భంగా గాంధీచౌక్ శ్రీ వరప్రదాత షిర్డిసాయి బాబా మందిరంలో బీదలకు చీరలు , లుంగిలు , టవల్ లు వంటి వస్త్రాలను ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీ వద్దిరాజు రవి గాయత్రి చేతుల మీదుగా అందజేశారు . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , అర్వపల్లి నిరంజన్ , కురువెళ్ళ వెంకట జగన్ మోహన్ రావు , పీవీడీ ప్రసాద్ , కాకరపర్తి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## అంగరంగ వైభవంగా అమ్మ వారి ఊరేగింపు

- అలరించిన కోలాట ఆట



**టీ మీడియా, అక్టోబర్ 13,వేంసూరు:**
ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా కనక దుర్గమ్మ అమ్మ వారి ఊరేగింపు సాంప్రదాయ పద్ధతిలో మేళ తాళాల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది.కోలాట బృందం మహిళలు,చిన్నారులు మాస్టర్ అంజి ఆధ్వర్యంలో ఆటలు ఆడి అలరింపజేశారు.భక్తి శ్రద్దలతో గ్రామ ప్రజలు అమ్మ వారికి పూజలు చేశారు.అమ్మ వారి ఊరేగింపు రథానికి నీళ్లు పోసి పూజించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొత్తా రామారావు,పర్స రాంబాబు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**టీ మీడియా, అక్టోబర్ 13, మహానంది:**
విద్యుత్ సిబ్బంది అనుక్షణం ప్రమాదకర పరిస్థితిలో పనిచేస్తుంటామని, ఈ సమయాల్లో దుర్గ దేవి అండదండలు అందరికీ ఉండాలని కోరుకున్నట్లు లైన్ ఇన్స్పెక్టర్ శంకర్ తెలిపారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లో విజయదశమిని పురస్కరించుకొని లైన్ మెన్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జాగ్రత్తలో మనం ఉంటూ, సిబ్బంది ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, కర్తవ్యాలను నిర్వర్తించాలన్నారు.విద్యుత్ సిబ్బందికి, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది.జానకి రామ్, విశ్వరూప చారి, నాగ సుబ్బరాయుడు, రంగస్వామి రెడ్డి, ఫకీరయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి అమ్మవారి నిమజ్జనం



**టీ మీడియా ,అక్టోబర్ 13, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో బంగారు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు నవ దుర్గా అమ్మవారు తొమ్మిది అవతారాలు 9 అవతారాలలో దర్శనమిచ్చి జగజ్జనని ఊరేగింపు యాత్ర ప్రారంభమైంది . అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారుల చెక్కభజన మహిళా మండలి బతుకమ్మ కోలాటాలు నాట్య కళాకారులు మహిషాసుర మర్దిని రూపంలో నాట్యం అందర్నీ ఆకట్టుకుంది నాట్య కళాకారుల నృత్యాలు అందర్నీ మంత్రముగ్ధులను చేశాయి. కొన్ని మండపాల దగ్గర పపోతరాజుల వేషాలు వేశారు పట్టణంలోని వివిధ మండపాల నుండి వివిధ రూపాలలో అమ్మవారు నిమజ్జనానికి తరలి వెళ్లాయి.

## గీతా జయంతి ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు

- భయాందోళనలో ప్రయాణికులు



**టీ మీడియా, అక్టోబర్ 13,ఢిల్లీ:**
దేశవ్యాప్తంగా రైలు ప్రమాదాలకు కుట్రలు జరుగుతున్నాయి. గత ఆగస్టు నెల నుంచి దాదాపు 18 ఘటనలు జరిగినట్లు భారతీయ రైల్వే వెల్లడించింది. మరోవైపు వరుస రైలు ప్రమాద ఘటనలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన రైలు ప్రయాణం ఇప్పుడు ప్రయాణికుల్ని భయపెడుతోంది. అక్టోబర్ 12న తమిళనాడులో భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదుగా దర్భాంగ వెళ్లాల్సిన భాగమతి ఎక్స్‌ప్రెస్ (12578) రైలు వేగంగా వచ్చి తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును ఢీకొంది. దీంతో13 కోచ్‌లు పట్టాలు తప్పాయి. ప్రమాద ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టింది.ఇదిలా ఉండగానే, మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో మరో రైలు ప్రమాదం కలకలం రేపింది. అక్టోబర్ 13 ఆదివారం ఉదయం గీతా జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు కోచ్‌లో మంటలు చెలరేగాయి. కురుక్షేత్ర–ఖజురహో మధ్య నడిచే గీతా జయంతి ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం మంటలు చెలరేగాయి. మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లా కేంద్రానికి 25 కి.మీ. దూరంలోని ఇషానగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంటలు వ్యాపించడాన్ని గమనించిన ప్రయాణికులు వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించగా.. వారు మంటలను ఆర్పివేశారు. స్టేషన్ మాస్టర్ ఆశిష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం, జరిగిన ప్రమాదంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది. వెంటనే మంటలు అదుపులోకి వచ్చాయని చెప్పారు.. మంటల కారణంగా రైలు దాదాపు గంట ఆలస్యంగా బయలుదేరిందని చెప్పారు. అయితే, కోచ్ దిగువ భాగంలో రబ్బరు వేడెక్కడం వల్ల మంటలు చెలరేగాయని రైల్వే అధికారులు వెల్లడించారు.






## మైసమ్మ ఆలయంలో...

# వసతులు కరువు

- నిద్ర వ్యవస్థలో దేవదాయ శాఖ
- దోచుకుంటున్న వ్యాపారాలు

**టీ మీడియా, అక్టోబర్ 12, వనపర్తి బ్యూరో :**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్ద కొత్తపల్లి మండలం నాయన పల్లి గ్రామ సమీపంలో వెలిసిన నాయన్ పల్లి మైసమ్మ దేవస్థానంలో భక్తులు నిలువు దోపిడీ కి గురి గురవుతున్నారని ఇతర ప్రాంతాలు వచ్చిన భక్తులు గగ్గోలు పెడుతున్నారు. ఆదివారం విజయదశమి పండుగ రావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కలను చెల్లించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఆలయాలలో ఒకటిగా చెప్పుకోదగ అలయం. నాగర్ కర్నూలు జిల్లా పెద్ద కొత్తపల్లి మండలానికి పది కిలోమీటర్ల దూరంలో నాయన పల్లి (చిన్ని రాముల చిన్న కొత్తపల్లి గ్రామాల మధ్య పూర్వం వ్యవసాయ పొలంలో వెలిగిన మైసమ్మ ఇప్పటికి రాష్ట్రంలోనే పెద్ద ఆలయాలలో ఇది ఒకటి. పేరు ప్రతిష్టలు పొందిన దేవతగా భక్తులు ప్రగాఢ విశ్వాసం సమస్యలు కోరిన కోరికలు తీర్చి తండోపతండాలుగా తరలివస్తుంటారు. మైసమ్మ ఆలయం ఇటీవల కాలంలోనే దేవాదాయ శాఖలో వీలీనమైంది. దేవాదాయ శాఖ కంటే ముందే నాయన పల్లి మైసమ్మ దర్శనం కోసం ప్రతి ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ముఖ్యంగా కర్ణాటక, రాయలసీమ, మహారాష్ట్ర, తమిళనాడు వివిధ రాష్ట్రాల నుంచి కూడా మైసమ్మ దర్శనానికి భక్తులు తరచి వస్తుంటారు. అయితే ప్రభుత్వాలు ఎన్ని మారిన నాయనపల్లి మైసమ్మ జాతరలోభక్తులను నిలువు దోపిడికి గురి చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఏ చిన్న వస్తువు తీసుకున్న ఆకాశం అటే విధంగా ధరలు విపరీతంగా పెంచి దోపిడీ చేస్తున్నారని ప్రజలు అరోపించారు.దర్శకానికి ఎన్నో కష్టాలు పడి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు కనీస వసతులు కల్పించ లేక పోతున్నారు. దేవాదాయ శాఖలో విలీనమైన కూడా ప్రభుత్వ భక్తులపైన మైసమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించే ప్రతి వస్తువుతో పాటు ముక్కుపుడకలు కండ్లు, వంట చేసుకునే సామాగ్రి కూడా ఆకాశాన్ని అంటే విధంగా ధరలు పెంచి నిలువు దోపిడీకి గుర చేస్తున్నారు అని భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తుల పట్ల జరుగుతున్న కక్షపూరితమైన చర్యలను ఇటీవల తిరుపతి దేవస్థానం నిలువెత్తు సాక్ష్యం అని ప్రజలు అంటున్నారు. రాష్ట్రంలోని మిగతా ఆలయాలలో కూడా సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు ముందు చూపు లేకుండా పనిచేస్తున్నారని విశ్వహిందూ విమర్శిస్తుంది. అయినప్పటికీ అలయ కమిటీలు పద్ధతి మరడం లేదు. కోల్లాపూర్ అసెంబ్లీ నియోజ వర్గంలోని నాయినిపల్లె మైసమ్మ దగ్గర భక్తులు దోపిడీకి గురైన పట్టించుకునే నాధుడే లేడు. ఎంతో ప్రసిద్ధి పొందిన నాయిని పల్లి మైనమ్ము దేవస్థానంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా భక్తులకు సరైన వసతులతో పాటు వ్యాపారుల దోపిడీ విషయంలో దేవాదాయ పాలకమండలి దేవదాయ శాఖ అధికారులు చర్యలు లేవు. మహిళలు పురుషులు బాత్రూంకి వెళ్ళడానికి మరుగుదొడ్లు ఉన్న వాటికి తాళం వేసి నిరుపయోగ ఉచ్చారు. సరైన పార్కింగ్ స్థలం లేకపోవడం వలన వాహనాలు రోడ్డు పైన నిలిచి రెండు మూడు గంటల పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పండగ వేల యాటలను కోసే కటిక వారు 500 /- నుంచి 1000/- రూపాయలు తీసుకుంటూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. భక్తులు త్రాగడానికి నీరు లేకపోవడం వల్ల డబ్బులు ఇచ్చి నీటిని కోనే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఆలయ కమిటీ సభ్యులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్న ఆలయ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరారు.




డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న
స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో
పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల
ఇంచార్జీలు , విలేకరులు కావలెను.
విలేకరులు
కావలెను.
Regd. No. 100/20
T MEDIA
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365

## లక్కీడ్రా పేరుతో..

# భారీ మోసం

## ఐదు గురు పార్ట్నర్లు, పదహారు మంది ఏజెంట్లు, రెండు వేల పై చిలుకు మంది సభ్యులు...

- నాలుగు కోట్ల రూపాయలు కు టోకరా
- కేసు నమోదు చేసినపోలీసులు.




**టీ మీడియా,అక్టోబర్ 13, చిన్నంబావి:** లక్కీ డ్రా స్కీంతో ఆశ పడి మోసపోయిన అమాయక ప్రజలు,లక్షల రూపాయలతో ఊడయించిన ఎంటర్ప్రైజెస్ నిర్వాహకుల సంఘటన వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో జరిగింది.మండల కేంద్రంలో తిరుమల ఎంటర్ప్రైజెస్ పేరుతో 2022 సంవత్సరంలో ఏర్పాటుచేసిన లక్కీ డ్రా స్కీమ్ సంబంధించిన ఎంటర్ప్రైజెస్ ఐదు గురు సభ్యుల తో ఏర్పాటు చేసి ప్రతి నెల 2000 మంది పై బడి సభ్యులతో కూడిన లక్కీ డ్రా లో నెల నెల 25 లక్షల పై బడి వసూళ్లతో లక్కీ డ్రా తీస్తూ సుమారు పది మందికి మాత్రమే స్కీం లో కనబరిచిన ప్రైజులను అందించేవారు. ఇలా పదహారు నెలలుగా లక్కీ డ్రా స్కీమును నడుపుతూ పదహారు మంది ఏజెంట్లు ఒక్కొక్కరు వందలాది మంది సభ్యులను ఎంటర్ప్రైజెస్లో సభ్యత్వాన్ని కొనసాగిస్తూ లక్కీ డ్రా స్కిమ్ కొనసాగించేవారు. 2022 నుండి 2024 జనవరి నాటికి లక్కీ డ్రా స్కీమ్ కాలం అయిపోవడంతో మిగిలిపోయిన సభ్యులకు వారు కట్టిన పదహారు వేల రూపాయల విలువగల ప్రైజ్ అందజేస్తామంటూ కరపత్రాలు ముద్రించడం జరిగింది. అనుకున్నట్లుగానే స్కీం అయిపోవడంతో గత పది నెలలుగా విలువైన వస్తువులకు ఆశపడి స్కీం కట్టిన సభ్యులు మరియు పదహారు మంది ఏజెంట్లు మోసపోవడం తమవంతయింది. సరిగ్గా స్కీమ్ చివరి దశలో పదహారు నెలలుగా చెల్లించిన డబ్బులను ఒక్కొక్కరుగా పార్ట్నర్లు తమ సొంతానికి వాడుకుని జారిపోవడంతో చివరగా స్కిం ప్రారంభించిన సభ్యులలో ఒకరు మాత్రమే మిగిలిపోవడం జరిగింది. అతనిపై ఒత్తిడి పెరగడంతో ఆత్మహత్యాయత్నం చేయడం జరిగింది. ఇది గమనించిన కొందరు పెద్దలు అతన్ని పిలిపించి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. ఇట్టి విషయంపై తనను స్కీం లో భాగస్వాములైన ఐదుగురు సభ్యులలో నలుగురు మోసం చేశారని, అందులో ఒకరు పరారీలో ఉన్నారని ఆయన వివరణ ఇచ్చారు. ఇది గమనించిన పదహారు మంది ఏజెంట్లలో ముప్పై ఐదు మందిని సభ్యులుగా చేర్చిన ఒక ఏజెంట్ కు ఐదు లక్షల ఆరవై వేల రూపాయలు చెల్లించి మోసపోయానని స్థానిక చిన్నంబావి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు 420, 406, R/W120,7/లాటరీస్ యాక్ట్ ప్రకారం నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.లాటరీలో మోసపోయిన రెండు వేల మంది పైబడి సభ్యులకు, పదహారు మంది ఏజెంట్లకు శట గోపం పెట్టిన వారిపై చిన్నంబావి ఎస్సై పబ్బతి రమేష్, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పై లాటరీ స్కీం లో వివిధ పార్టీలకు చెందిన కీలక నాయకులు సైతం భాగస్వామ్యం ఉన్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత అధికార పార్టీకి చెందిన ఒక గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి సైతం సభ్యుడిగా ఉండి ప్రజలను మోసం చేయడం తో ఆ నోట ఈ నోట మండలంలో రాజకీయ నాయకుల జోక్యం పై పలువురు చర్చోప చర్చలు కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా లక్కీ లాటరీ స్కీమ్ తో అక్రమ ఆస్తులు కూడపెట్టి ప్రజలను మోసం చేస్తున్న ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దనీ మండల ప్రజలు వాపోతున్నారు.

## పొనుగోటి శ్రీనివాస్ రావు జన్మదినం వేడుకలు



**టీ మీడియా,అక్టోబర్ 13,ఎండపల్లి :**మండలం పాతగూడూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు ఉమ్మడి మండలాల వ్యాప్తంగా అభిమానులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు,వేడుకలల్లో భాగంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తన అభిమానులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఎంతో మందికి ఎన్నో రకాలుగా సహాయం అందించిన మంచి మనసున్న మహనీయుడు అని కొనియాడారు. సామాజిక సేవ చేసి ఎంతో మంది మన్ననలు పొందారని ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరిన్ని ఘనంగా జరుపుకోవాలని ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు..

### -పలువురికి జరిమానాలు..



**టీ మీడియా, అక్టోబర్ 13,మహానంది:** మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సరైన దృవపత్రాలు, త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేని 20 మంది వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.ప్రతి ఓక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు, వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేయటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు.ఆటోలు,నాలుగు చక్రాల, వాహనాలు నడిపేవారు, కచ్చితంగా యూనిఫాంలు ధరించాలని, వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్లు ఉండాలని, సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
T MEDIA
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook
టీ-మీడియా మరో ముందడుగు
తాజా సమాచారం తో
ప్రతీ రోజు మీ ముందుకు
బ్రేకింగ్ న్యూస్ ఎడిషన్